ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 27.05.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రభుత్వ ఆస్తుల విధ్వంసానికి బీఆర్ఎస్ నాయకులు బహిరంగంగా పిలుపునివ్వడం చట్టవ్యతిరేక చర్య అని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

2. వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో వర్షాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అదనపు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

3. మొక్కజొన్న సేకరణలో సరికొత్త రికార్డు నెలకొల్పిన ప్రభుత్వం , లక్ష మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రెండు రోజుల్లో 1,173 కోట్ల రూపాయలు జమ చే యనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటించారు.

4. హైదరాబాద్, కూకట్‌పల్లి ఆర్టీసీ బస్ డిపోలో ఈరోజు 60 ఎలక్ట్రిక్ బస్సులను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.

**భట్టి విక్రమార్క**

విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని , రాబోయే విద్యా సంవత్సరానికి గురుకులాలను పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశించారు. ఈరోజు ఖమ్మం కలెక్టరేట్ లో గురుకుల , సంక్షేమ వసతి విద్యాసంస్థలపై సమీక్షించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ... జిల్లాలో ప్రతి సంవత్సరం గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వేసవి కాలంలోనే అవసరమైన మరమ్మతులు, మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాల పనులను వేగవంతం చేయాలని భట్టి ఆదేశించారు.

**PTC, KMM**

**వివేక్ వెంకటస్వామి**

రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని , చెన్నూరు నియోజకవర్గంలో పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా లో ప్రభుత్వ పాఠశాలల్లో పడవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...

బైట్ ... మంత్రి వివేక్

పీటీసీ, మంచిర్యాల

**కిషన్ రెడ్డి**

ప్రభుత్వ ఆస్తుల విధ్వంసానికి బీఆర్ఎస్ నాయకులు బహిరంగంగా పిలుపునివ్వడం చట్టవ్యతిరేక చర్య అని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజల చెమటతో నిర్మించిన సింగరేణి వంటి సంస్థలను కాలబెట్టాలని చెప్పడం , రైలు పట్టాలను కోయాలని పిలుపునివ్వడం తెలంగాణ ప్రజలను అగౌరవపరచడమేనని విమర్శించారు.

అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్‌లో అసహనం పెరిగిపోతోందని , సమాజంలో హింస, అరాచక వాతావరణం సృష్టించి రాజకీయ ప్రాధాన్యం పొందాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కూడా విదేశాల్లో భారత్ వ్యతిరేక ప్రసంగాలు చేయడం , కుల మత విద్వేషాలు రెచ్చగొట్టడం ద్వారా దేశంలో అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్ర మంత్రి ఆరోపించారు. తెలంగాణలో హింసా రాజకీయాలకు స్థానం లేదని , యువతను తప్పుదోవ పట్టించే , దేశ ఆస్తుల విధ్వంసాన్ని ప్రోత్సహించే రాజకీయాలను తెలంగాణ ప్రజలే తిరస్కరించాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

డెస్క్

**సీఎం అలర్ట్**

వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో వర్షాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అదనపు ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కల్లాల్లోని ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇప్పటికే కొనుగోళ్లు పూర్తైన కేంద్రాల నుంచి టార్పాలిన్లను తరలించాలని అన్నారు. బలమైన ఈదురుగాలులు వీస్తాయన్న వాతావరణ కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు.

డెస్క్

**ఇళ్లు**

హైదరాబాద్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో లక్ష LIG ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , అజారుద్దీన్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీతో కలిసి ఈరోజు నాంపల్లి , మలక్‌పేట్, బహదూర్‌పురా నియోజకవర్గాలలో పలు స్థలాలను పరిశీలించారు. కుల్సుంపురా, అఫ్జల్ సాగర్ ప్రాంతాల్లో కాలదేరా, గడ్డిఅన్నారంలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను కూడా పరిశీలించారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా

ప్రభుత్వం అడుగులు వేస్తోందని , తొలి విడతలో లక్ష ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ సందర్భంగా చెప్పారు.

డెస్క్

**మొక్కజొన్న**

మొక్కజొన్న సేకరణలో రికార్డు నెలకొల్పిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం , లక్ష మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రెండు మూడు రోజుల్లోనే 1,173 కోట్ల రూపాయలు జమ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 14 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న సేకరణ పూర్తయినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని గోడౌన్‌లతో పాటు, ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా పొరుగు రాష్ట్రాల గోదాములకు కూడా మొక్కజొన్న తరలింపు చేపట్టినట్లు వెల్లడించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు, సేకరణలో పారదర్శకత పాటించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

డెస్క్

**పొన్నం**

హైదరాబాద్ లోని కూకట్‌పల్లి ఆర్టీసీ బస్ డిపోలో ఈరోజు 60 ఎలక్ట్రిక్ బస్సులను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ , ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి , మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ మరో ఢిల్లీ కాకూడదనే సంకల్పంతో కాలుష్యాన్ని తగ్గించేందుకు విద్యుత్ బస్సులను ప్రవేశపెడుతున్నామని తెలిపారు. 2027 నాటికి మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రస్తుతం ఆర్టీసీలో మొత్తం 10 వేల బస్సులలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని , కేంద్ర ప్రభుత్వ పథకం కింద మరో 2 వేల 200 ఎలక్ట్రిక్ బస్సులు త్వరలో అందుబాటులోకి రానున్నాయని మంత్రి వెల్లడించారు.

బైట్ ... పొన్నం ప్రభాకర్

పిటిసి, మేడ్చల్

**సివిల్ సప్లైస్**

రైతులు ఆందోళన చెందవద్దని , తడిసిన వడ్లను కూడా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందిని పౌర సరఫరాల శాఖ తెలియజేసింది. ఇప్పటివరకు 58 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేసినట్లు పేర్కొంది. వాటికి సంబంధించి 10 వేల కోట్ల రూపాయలకు పైగా విడుదల చేసినట్లు వివరించింది. రైతులు ఏదైనా సమస్య ఎదురైతే 1967 హెల్ప్ లైన్ కు కాల్ చేయాలని కోరింది.

డెస్క్

**గవర్నర్**

తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా రేపు జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని వర్గాల ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగ స్ఫూర్తికి, అత్యున్నత భక్తి భావానికి ప్రతీకగా నిలుస్తుందని గవర్నర్ తమ సందేశంలో పేర్కొన్నారు. పంచుకోవడం, దాతృత్వం, భక్తి, నిరుపేదలకు సహాయం చేయడం వంటి విలువలు ఇస్లామిక్ విశ్వాసంలో ఈ పండుగకు విశేష స్థానాన్ని కల్పిస్తాయని అభిప్రాయపడ్డారు.

డెస్క్

**ఖాదీ**

ఖాదీ, గ్రామోద్యోగ రంగం 2025-26 ఆర్థిక సంవత్సరంలో 1 లక్ష 87 వేల 105 కోట్ల రూపాయల విక్రయాలతో చారిత్రక మైలురాయిని అధిగమించిందని కేవీఐసీ చైర్మన్ మనోజ్ కుమార్ వెల్లడించారు. 2013-14తో పోలిస్తే గత 12 సంవత్సరాల్లో ఉత్పత్తిలో 380 శాతం వృద్ధి , విక్రయాల్లో 501 శాతం అసాధారణ వృద్ధి నమోదైందని ఆయన తెలిపారు. ఉపాధి కల్పనలో కూడా 56 శాతం వృద్ధి సాధించి 2.04 కోట్ల మందికి ఉపాధి లభించినట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం పీఎంఈజీపీ కింద 2025-26లో 66 వేల 494 కొత్త

యూనిట్లు స్థాపించినట్లు, వీటి ద్వారా 7 లక్షల 31 వేల మందికి ఉపాధి లభించిందని తెలిపారు. మహిళా సాధికారత విషయంలోనూ కేవీఐసీ ముందంజలో నిలిచిందని చైర్మన్ పేర్కొన్నారు. 2025-26లో శిక్షణ పొందిన వారిలో 59 శాతం మహిళలేనని తెలిపారు.

డెస్క్

**బండి సంజయ్**

రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో మొదటి నుండి విఫలమైం దని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ , డెప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి కేంద్ర మంత్రి బొమ్మకల్ లోని ఐకేపీ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ...

బైట్ ... బండి సంజయ్

పిటిసి, కరీంనగర్

**MULUGU బైట్**

చిరు వ్యాపారులు, నూతనంగా వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం ప్రయోజనకరంగా ఉందని ములుగు జిల్లా కు చెందిన గుండెబోయిన శ్రీకళ ఆకాశవాణితో మాట్లాడుతూ చెప్పారు.

బైట్ ... గుండెబోయిన శ్రీకళ

పిటిసి, ములుగు

**హరీష్ రావు**

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ఆంక్షలు లేకుండా ప్రతి గింజనూ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు సిద్దిపేట జిల్లా లోని పలు వడ్ల కొనుగోలు కేంద్రాలను హరీశ్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ప్రభుత్వం సకాలంలో వడ్లు కొనకపోవడం వల్లే ఆరుగాలం పండించిన పంట తడిసి ముద్దయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పిటిసి, సిద్దిపేట

**శ్రీధర్ బాబు**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కూకట్ పల్లి, అమృత్ నగర్ తాండాలో పలు అభివృద్ధి పనులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. 62 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించి, లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... దశల వారీగా పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ పూర్తి చేసున్నామన్నారు.

పిటిసి, మేడ్చల్ మల్కాజిగిరి

**తుమ్మల**

కోహెడ మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లపై వ్యవసాయ , మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమ ఏర్పాట్ల కోసం వివిధ శాఖల హెచ్‌వోడీలు , రాష్ట్ర స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు , రైతులు, ప్రజా ప్రతినిధులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. వేదిక ఏర్పాట్లు , ట్రాఫిక్ నియంత్రణ, తాగునీటి సదుపాయం, పార్కింగ్, భద్రత, విద్యుత్, పారిశుధ్యం వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రి సూచించారు.

డెస్క్

**కడియం శ్రీహరి**

మహిళల ఆర్థిక స్వాతంత్ర్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా, అశ్వరావుపల్లిలో ఇందిరా మహిళా శక్తి సౌర విద్యుత్ ప్లాంట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. గతంలో మండల మహిళా

సమాఖ్యకు ప్రభుత్వ సహకారంతో ఒక బస్సును కొనుగోలు చేసి, దానిని ఆర్టీసీకి అప్పగించడం ద్వారా ప్రతి నెల 69 వేల రూపాయల ఆదాయం వస్తోందని గుర్తు చేశారు.

పిటిసి జనగామ జిల్లా

**జల శక్తి అభియాన్ జనసంచాయ్–జన్ భాగీదారి**

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రాధ్యానత ఇస్తోందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ అన్నారు. నల్లగొండ జిల్లా , చిన్నకాపర్తి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ , జల శక్తి అభియాన్ జనసంచాయ్–జన్ భాగీదారి కార్యక్రమాల అమలును జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి పరిశీలించారు. ఈ క్రమంలో ఉపాధి కూలీలతో మాట్లాడి వారి పనుల వివరాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

పిటిసి, నల్గొండ